ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

గురువారం । 14 । మార్చి । 2024 పేజీలు: 12



# నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలి

ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలి

నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలపై కౌన్సిలర్లు, అధికారులతో సమావేశం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి): ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు మున్సిపల్, మిషన్ భగీరథ,ట్రాన్స్కో అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి ..మిగతా 2లో



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌తో బీడు భూములు సస్యశ్యామలం

ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

కోదాడలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తాం..

కోదాడలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తాం..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్

2



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

అదనపు జడ్జ్ మారుతీ దేవి

అదనపు జిల్లా జడ్జ్ జయరాజు

12





# పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

2

# మహిళా కార్మికుల సమస్యలన్నింటిని సానుకూలంగా పరిష్కరిస్తాం

మహిళా కార్మికుల సమస్యలున్నటిని పరిష్కరించేందుకు కృషి

కాంగ్రెస్ హయాంలో మహిళలకు పెద్దపీఠ

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి కింద ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, ఎల్పీజీ సౌకర్యం వంటివి ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

2



# పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తితో కలిసి ఏఆర్వోలు, పోలీసు అధికారులతో పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, ర్యాంపులు, విద్యుత్తు, ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై 2 రోజుల్లో నివేదిక సమర్పించాలని, ఎక్కడైనా పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్చాల్సి వస్తే రెండు రోజుల్లో తెలియజేయాలని చెప్పారు. మరోసారి బిఎల్ఓ నియామకాలను సరిచూసుకోవాలని ఎవరైనా బదిలీ అయి ఉంటే ఆ మార్పులు అన్నింటిని సరిచేసి నివేదిక సమర్పించాలన్నారు. హెూం ఓటింగ్ కు సంబంధించి ఎన్నికల కమిషన్ ఈ విడత 85 సంవత్సరాల కు పెంచినందున 12 -డి పై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై పోలీసు అధికారులతో చర్చించి రూపొందించాలని, అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాలను గుర్తించాలని, ఎన్నికలకు నియమించిన అన్ని బృందాలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, పోలీసు సిబ్బందితో కలిపి శిక్షణ నిర్వహించాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ఎన్నికల ప్రణాళిక రూపొందించాలని ,ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వివి టి, ఎం సి సి బృందాలను నియమించాలని,సెక్టోరల్ అధికారులను ముందే గుర్తించి సిద్ధం చేసుకోవాలని, సెక్టార్ల అధికారులు వారికి కేటాయించిన సెక్టర్లను మూడుసార్లు సందర్శించాల్సి ఉంటుందని, పోలీసు అధికారులతో కలిసి సందర్శించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సువిధ పర్మిషన్లు, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ నామినేషన్లు ఇతర సమయాలలో బందోబస్తు ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాటించిన అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ కొత్తగా ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలను సైతం దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని పోలీసు అధికారుల ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఆర్వోలు, పోలీసు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహిళా కార్మికుల సమస్యలన్నింటిని సానుకూలంగా పరిష్కరిస్తాం



నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి): మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలన్నింటిని సానుకూలంగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం నల్గొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ మహిళా కార్మికులు, మెప్మా ఆర్ పి ల తో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా మహిళా కార్మికుల సమస్యలున్నటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆదుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల వరకు పరిమితిని పెంచడం జరిగిందని, ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని, నల్గొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ పట్టణంలో తాగునీటి ఇబ్బంది రాకుండా పట్టణంలోని 15 కాలనీలకు నీటి సరఫరా జరిగే విధంగా 2 కోట్ల రూపాయలతో పెద్ద పెద్ద ట్యాంకులను నిర్మిస్తున్నామని, 6 నెలల్లో వీటిని పూర్తి చేస్తామని, నల్గొండ పట్టణంలోని ప్రతి గల్లీలో సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లో మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలన్న ఉద్దేశంతో రానున్న 5 ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు ఇవ్వనున్నామని తెలిపారు. మహిళలలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు నల్గొండలో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. 120 మంది మహిళలకు ఉచితంగా తాను కుట్టుమిషన్లు ఇస్తున్నానని చెప్పారు. నెలకు 200 లేదా 300 మందికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి నల్గొండ పట్టణంలో మొత్తం 5000 మందికి కుట్టు మిషన్లు ఇచ్చి ఆర్థికంగా బాగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు . జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళా కార్మికులు కనిపించకుండా శ్రమ చేసే వారని, మహిళా దినోత్సవం సందర్భంగా వారిని గుర్తించి సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం కనిపించకుండా పనిచేసే వారికి గుర్తింపు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి కింద ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, ఎల్పీజీ సౌకర్యం వంటివి ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ డిఆర్ఓ డి రాజ్యలక్ష్మి, నల్గొండ ఆర్డీవో రవికుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మహిళా కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ తో బీడు భూములు సస్యశ్యామలం**

**ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం**

**కోదాడలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తాం..**

**కోదాడలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తాం.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్**



కోదాడ టౌన్ మార్చి 13 ( ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు అన్నారు.కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న రెడ్లకుంట , ఉత్తం పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు డిప్యూటీ సీఎం,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా శాంతినగర్, రెడ్ల కుంట్ల గ్రామాల్లో పదివేల ఎకరాల వరకు పంటకు సాగు చేసే అవకాశం ఉందనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని ఆయకట్ చివరి భూములకు సాగు నీరు అందించడమే తమ లక్ష్యం అన్నారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3,500 మంది నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు అందివ్వనున్నట్టు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మార్చి ఒకటో తేదీ నుంచి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లులను మాఫీ చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందనిఅన్నారు. ప్రజా ప్రతినిధులుగా గెలిసిన మరుక్షణమే ఉత్తమ్ దంపతులు అభివృద్ధిపై దృష్టి పెట్టారని గుర్తు చేశారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల సమయంలో 50వేల మెజార్టీకి తగ్గకుండా సవాల్ చేయడం గొప్ప విషయం కాదన్నారు.కోదాడలో పట్టణంలో రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలి





సరఫరా, విద్యుత్ సరఫరాలపై కౌన్సిలర్లు, అధికారులతో సమావేశమయ్యారు. వర్షాలు లేక ఈ సంవత్సరం బోర్లన్ని ఎండిపోయాయని, 3 నెలలపాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కర్ణాటకలో సైతం తాగునీటికి తీవ్ర సమస్య ఉందని, బెంగళూరు పట్టణంలో తగు నీటి సమస్య ఉందని, కర్ణాటక నుండి తెలంగాణకు తాగునీటిని తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో త్వరలోనే కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరిస్థితులలో మున్సిపల్ అధికారులు తాగునీటితో పాటు, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకల్వర అన్నారు. 25 సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని, అందువల్ల నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. తాగునీటి సరఫరా విషయంలో నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఎన్ని ట్యాంకర్లు కావాలన్నా తెప్పిస్తామని, అదే సమయంలో తాగునీటిని వృధా చేయవద్దని, జాగ్రత్తగా వాడాలని, అవసరమైతే ముడి నీటిని కూడా సరఫరా చేస్తామన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నచోట తక్షణమే పరిష్కరించాలని, విద్యుత్ లైన్లు మార్చాల్సిన చోట, ట్రాన్స్ఫార్మర్లు, ఇతర మెటీరియల్ అవసరమైతే బడ్జెట్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన విద్యుత్ అధికారులను ఆదేశించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ కొన్ని వార్డులలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, పట్టణంలో రోజు మార్చి రోజు 20 నుండి 30 నిమిషాలు తాగు నీరు వస్తున్నదని, కొన్నిచోట్ల లీకేజీలు అవుతున్నాయని, వాటిని అరికట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ తాగునీటికి సమస్యలు ఉంటే అవసరమైతే అదనపు ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేస్తామని, అయితే తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ప్రత్యేకించి తాగునీటిని వృధా చేయవద్దని, తోటలకు, గార్డెన్ కు, ఇల్లు శుభ్రం చేసుకునేందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని,వీటికి ముడి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. అంతకుముందు మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరా పై వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్, ఆర్డిఓ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సమగ్ర భూ సర్వే నిర్వహించి ధరణి లోపాలను సవరించాలి. వై వి.



నడిగూడెం ,మార్చి 13, ప్రజా జ్యోతి: సమగ్ర భూ సర్వే నిర్వహించి ధరణి లోపాలను సవరించాలని, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. తెలంగాణ లో 2.45 లక్షల ధరఖాస్తులకు గాను 1.10లక్షల ధరఖాస్తులు పరిష్కరించినట్లు అధికారులు తెలియ జేశారు. ధరణిలో ఉన్న లోపాలను సరిచేయడం ద్వారా భూమాత పథకాన్ని రైతులకు అందుబాటులోకి తేవాలని సమావేశం కోరుతున్నది. గత ప్రభుత్వం "పాసుపుస్తకాల చట్టం - 1971" లోని సెక్షన్ 26ను మార్పు చేసింది. గత లోపాలకు తోడు, అదనపు లోపాలతో రైతులు ఇబ్బందులు పడ్డారు.

పల్లెప్రకృతివనం, డంపింగ్ యార్డులు, స్మశానవాటికలు, డబుల్ బెడ్రూం, ప్రాజెక్టులు, రహదారుల పేరుతో పేదల భూములను నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ప్రభుత్వ అధికారులు చేసిన తప్పుల వలన, అనగా రికార్డులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు రాయడంతో లక్షలాది మందికి పాసుపుస్తకాలు రాలేదు. దీనిపై వేసిన కేబినెట్ కమిటీ ధరణి లోపాలవల్ల 13లక్షల మందికి పాసుపుస్తకాలు ఇవ్వలేదని నివేదిక ఇచ్చింది.

ధరణి చట్టంలోని సెక్షన్-8లో వారసత్వంగా వచ్చిన ఆస్థిని కూడా వారసులకు రిజిస్ట్రేషన్ చేయాలని, అందుకు మ్యుటేషన్ ఫీజు చెల్లించాలని నిర్ణయించారు. వారసత్వంగా వచ్చే ఆస్తికి ధరణి నాటికి ఎలాంటి రిజిస్ట్రేషన్లు గాని, ఛార్జీలుగాని లేవు. కుటుంబ "భాగస్వామ్య పత్రం (పైస్థానామ)" ద్వారా వారసత్వ హక్కులు మార్చాలి. పురాతన కాలం నుండి వస్తున్న రెవెన్యూ రికార్డుల్లోని "సాగుదారుల కాలం (ఖాస్తు కాలం)ను తొలగించారు. దీని వల్ల వాస్తవ సాగుదారులకు నష్టం వాటిల్లింది, తెలంగాణలో సాదాబైనామాలపై కొనుగోలు చేసినవారు, కౌలుకు చేసేవారు. భూములు తాకట్టుపెట్టిన వారు తమ హక్కులు కోల్పోయారు. దాన్ని గత ప్రభుత్వం తొలగించడం వల్ల లక్షల మంది తమ స్వాధీనపు హక్కును కోల్పోయారు. రెవెన్యూ రికార్డుల్లో తిరిగి సాగుదారుల కాలం (కౌలుదారుల కాలం)ను పెట్టాలి. గతంలో తహశీల్దారు. ఆర్డీవో, కలెక్టర్ కోర్టుల్లో రెవెన్యూ కేసులు ఫైల్ చేశారు. ఈ మూడు కోర్టులను గత ప్రభుత్వం రద్దు చేసింది. ఫలితంగా ఆ కోర్టుల్లో నడుస్తున్న 16,140 కేసులను రద్దు చేశారు. ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పినప్పటికీ పరిష్కారం కాలేదు. ప్రతి వివాదం ఉన్న రైతు సివిల్ కోర్టుకు వెళ్ళడం సాధ్యంగాని పని, అందువల్ల రైతులకు అందుబాటులో ఉన్న రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించాలి.

భూముల రిజిస్ట్రేషన్లో "22ఎ నిషేధ రిజిస్టర్"ను విస్తరించారు. గతంలో ప్రభుత్వ భూములకు, అసైన్డ్ భూములు, అడవి బంజర్లకు మాత్రమే వర్తించిన ఈ నిషేధ చట్టాన్ని పట్టాదారులకు కూడా అన్వయింపజేశారు. ఒక భూమిలో కొంతభాగం రిజిస్ట్రేషన్ చేసినచో మిగతా భూమిని 22ఎ క్రింద నిషేధించారు. నిషేధపు రిజిస్టర్లో నుండి వాస్తవ హక్కుదారుల భూములను తొలగించాలి.

గ్రామసభల ద్వారా కౌలుదారులను గుర్తించాలి. ఒక సంవత్సరానికి ఉపయోగపడే విధంగా "లోన్ ఎలిజబిలిటీ కార్డు"నుఇవ్వాలి. ప్రస్తుతం ధరణి చట్టంలోని లోపాలను సవరించుటకు కొత్తగా సవరణ చట్టాలు చేయాలి. గత ప్రభుత్వం 13 లోపాలను సరిచేయడానికి "ఒక మాడ్యూల్" నిర్ణయించి ప్రతి రైతునుండి రు.1650లు మీ సేవద్వారా చెల్లించి పై లోపాలను సరిచేసుకోవాలని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవానికి పై లోపాలు ప్రభుత్వ అధికారుల ద్వారా జరిగినవి మాత్రమే. వాటిని సరిచేయడానికి రైతులు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ వేలాది రూపాయలు రైతుల నుండి అక్రమంగా వసూలు చేసింది. ఫీజు చెల్లించినవారికి కూడా నేటికీ ఎలాంటి సవరణలు చేయలేదు. అందువల్ల ధరణి చట్టం ద్వారా వచ్చిన లోపాలను "డిజిటలైజేషన్ లోపాల పేరుతో" గత ప్రభుత్వం దాటవేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ లోపాలను సరిచేయడానికి గ్రామాల్లో సభలు ఏర్పాటు' చేయడం ద్వారా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి సరిచేయాలి.

1940లో రాష్ట్రంలో భూసర్వే జరిగింది. నేటి వరకు ఎలాంటి సర్వేలు జరగలేదు. అక్రమార్కులు రికార్డులను మార్పులు చేశారు. భూసర్వే జరపడానికి ఈ ప్రభుత్వం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. సాదా బైనామాలను రెగ్యులరైజ్ చేయాలి. కొనుగోలు చేసిననాటి రిజిస్ట్రేషన్ ఛార్జీలను వసూలు చేయడం ద్వారా రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్) ను అమలు చేయాలి. దేవాదాయ, ధర్మాదాయ, వక్స్, భూదాన భూములను సర్వే చేసి భూ అక్రమణల నుండి రక్షించాలి.

కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయడం ద్వారా ప్రభుత్వ, సీలింగ్, బంజర్లను పేదలకు పంచాలి. 1973 భూ సంస్కరణల చట్టంలోని లోపాలను సరిదిద్దాలి. క్యాబినెట్ ఆమోదంతో సీలింగ్ చట్టాలకు తూట్లు పొడిచే విధంగా గత ప్రభుత్వం భూములను కేటాయించింది. భూసేకరణ సందర్భంగా లావోణి, అసైన్డ్ భూములకు మార్కెట్ ధర చెల్లించాలి. లేదా భూమికి భూమి ఇచ్చి భూసేకరణ చేయాలి. ధరణి చట్టం లోని లోపాలను సవరణ చేస్తూ శాసనసభలో ఆమోదించి చట్టం చేయాలి. విఆర్ వ్యవస్థను పునరుద్దరించాలి. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని వీరాంజనేయులు కోరారు.



## కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన కుల సంఘ నాయకులు

భువనగిరి మార్చ్ 13 (ప్రజాజ్యోతి): ముఖ్య,మంత్రివర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో గల,16 బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు,చేసినందున అందులో పద్మశాలి కి సంబంధించి ప్రత్యేక కార్పొ రేషన్ ఏర్పాటు చేసినం దుకుగాను యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు చేనేత వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల,నాగేశ్వ రరావు కి మరియు,బిసి శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్,మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం పక్షాన ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు కార్య నిర్వాహక అధ్యక్షులు వలందాస్ ఆది నారాయణ ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్ కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం,బింగి జంగయ్య, కార్యదర్శి కూరపాటి అంజయ్య భువనగిరి పట్టణ అధ్యక్షులు, ఎర్రగుంట వెంకటేశం,కార్యని ర్వాహక, అధ్యక్షులు, భువనగిరి వెంకట రమణ జెల్లా,జగదీష్ అందే దయాకర్ పులిపాటి, సుదర్శన్, సత్య నారాయణ, తదితరులు పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

ఆలేరు, మార్చి 13, (ప్రజాజ్యోతి): ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. బుధవారం ఆలేర్ పట్టణంలోని సిపిఐ పట్టణ కమిటీ సమావేశం మాతృజ్ఞానం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిర అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు అందజేయాలని, పేదలకు రేషన్ కార్డులు, 500 ల గ్యాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అర్హులైన పేదలకు అందించాలని మహిళలకు 2500, ప్రభుత్వ భూములలో ఇంటి పట్టాలు ఇవ్వాలని అన్నారు. వేసవికాలం దృష్ట్యా తాగునీరు తాగునీరుకు ఇబ్బంది కలగకుండా అధికారులు జాగ్రత్త పడాలని, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు జంగా సరళ, జంగా సరళ, తుమ్మా నాగమణి, జహంగీర్ బి, శివరాత్రి వెంకటేష్, గుండ్ల మల్లేశం, లక్ష్మి, విజయ, యాద పాక లక్ష్మి, యాదమ్మ, ఐలయ్య తదితరులు ఉన్నారు.




## ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్డు పనుల ప్రారంభం

తుర్కపల్లి మండలం, మార్చి 13(ప్రజాజ్యోతి ): తుర్కపల్లి మండల కేంద్రం లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య నిధులతో సిసి రోడ్డు పనులను బుధవారం రోజున మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్ ప్రారంభించారు . ఈ సందర్భంగా సోమల్ల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాముల రాజు గౌడ్,జీవిలిక పల్లి శ్రీనివాస్, పర్వతాలు, గణేష్, బోరెడ్డి సంతోష్ రెడ్డి, కురేళ్ళ శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## కోదాడ పట్టణంలో శ్రీ భార్గవ్ రామ మొబైల్స్ ప్రారంభోత్సవం








కోదాడ టౌన్ మార్చి 13 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో మా చే నూతనంగా ఏర్పాటు చేయబడినటువంటి శ్రీ తిరుమల ప్లాజా అండర్ గ్రౌండ్ లో శ్రీ భార్గవ్ రామ మొబైల్స్ గ్రాండ్ గా ఓపెనింగ్ చేసిశారు. ఈ ఓపెనింగ్ కి ప్రముఖ డాక్టర్ అయినటువంటి ప్రమీల శ్రీపతి రెడ్డి వారి కుమారులైనటువంటి సందీప్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరైనారు నా బంధుమిత్రులైనటువంటి మా ఊరి గ్రామ పెద్దలు అలాగే నా మిత్రులు మొబైల్ షాప్ అసోసియేషన్ మెంబర్స్ చాలామంది వచ్చి ఈ ఓపెనింగ్ లో పాల్గొని మమ్మల్ని సంతోషపరిచినారు వాళ్లకు మా కృతజ్ఞతలు. మా వద్ద అన్ని రకముల మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీస్ కలదు చక్కని అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ప్రోప్రేటర్ కే . రామకృష్ణ.

## బ్యాంకింగ్, ఫైనాన్సులో ఉచిత శిక్షణ

నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కు చెందిన అభ్యర్థులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ద్వారా హైదరాబాదులో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్లో రెండు నెలల నాన్ రెసిడెన్షియల్ ఉచిత ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అని టి.యస్. బిసి. స్టడీ సర్కిల్, డైరెక్టర్, కె.విజయ్ కుమార్ అని ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్బంగా మాట్లాడుతూ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్మెంట్ ఉంటుంది. ఇట్టి శిక్షణకు గ్రాడ్యుయేట్ మరియు 26 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న బి.సి అభ్యర్థులు తేదీ 15.03.2024 నుండి 25.03.2024 వరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన అభ్యర్థులు %ఝఝ్.ంఎఎర్బఎఎఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. అభ్యర్థులను ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ తేది:31.03.2024 న నిర్వహించి వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వబడును. ఇతర వివరాలకు టియస్ బిసి స్టడీ సర్కిల్, నల్లగొండ లేదా 08682-220007 నందు సంప్రదించండి.

# ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



ఆలేరు, మార్చి 13, (ప్రజాజ్యోతి): ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ముదిరాజుల చిరకాల వాంఛ అయిన ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మార్చిలో ఉన్న ప్రభాకర్ గౌడ్ కు జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గతంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వివిధ ముదిరాజ్ సంఘాల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల తామంతా రుణపడి ఉంటామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని అన్నారు.

# తెలుగు రైతుబడి వ్యవస్థాపకుడికి దక్కిన అరుదైన అవకాశం



నిడమనూరు, మార్చి 13(ప్రజాజ్యోతి):నేషనల్ క్రియేటర్ అవార్డ్స్ లో అగ్రస్థానంలో నిలిచిన తెలుగు రైతుబడి సంస్థ వ్యవస్థాపకుడు జూలకంటి రాజేందర్ రెడ్డికి మరో అరుదైన అవకాశం దక్కింది. ఢిల్లీలో జరిగే ఎంటర్ ప్రెన్యూర్ షిప్ 2024 సదస్సులో ప్రసంగించాల్సిందిగా ఐఐటీ ఢిల్లీ ఆహ్వానించింది. మార్చి 15, 16 తేదీల్లో ఇంద్రప్రస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఢిల్లీ లో జరిగే ఈ కార్యక్రమంలో వ్యవసాయం అనుబంధ రాంగాల్లో తాజా అవకాశాలపై చర్చ జరగనుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయం అనుబంద రంగాల్లో యువతకు ఉన్న సరికొత్త అవకాశాల గురించి వివరించాలని రైతుబడి రాజేందర్ రెడ్డికి ఆహ్వానం అందింది. రాజేందర్ రెడ్డి తెలుగు రైతుబడి అనే పేరుతో సామాజిక మాద్యమాల ద్వారా రైతులకు సమగ్ర సమాచారం అందిస్తుంటారు. కాగా ఇటీవలే భారత ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ క్రియేటర్ అవార్డ్స్ లో వ్యవసాయ విభాగంలో ఎంపికైన 9 మందిలో అగ్ర స్థానం సంపాదించుకున్నారు.

# ఘనంగా షష్టిపూర్తి వేడుకలు

మోతె మార్చి 13( ప్రజాజ్యోతి ): మండల పరిధిలోని మామిళ్ల గూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నవిలే నర్సయ్య అలివేలు దంపతులు బుధవారం తమ షష్ఠి పూర్తి చేసుకున్నారు. నర్సయ్య



దంపతులకు ముగ్గురు ముగ్గురు కూతుర్లు సంతానం వారు తమ తల్లి తండ్రుల షష్ఠి పూర్తిని ఘనంగా నిర్వహించారు. నరసయ్య దంపతులు మాట్లాడుతూ...తమ కూతుర్లు అల్లుళ్ళు మనవవలు మనవరాళ్లు, బావలు చెల్లెళ్ళు బంధుమిత్రుల సమక్షంలో ఈ వేడుక జరుపుకోవడం తమకు చాల సంతోషంగా ఉందని అన్నారు.

# ఎంఎన్అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు పరీక్ష కిట్టు పంపిణీ

**పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులు (పరీక్ష కిట్టు) పంపిణీ**





నిడమనూరు,మార్చి13(ప్రజాజ్యోతి):నిడమనూరు ఆదర్శ పాఠశాల, కస్తూర్బీగాంధీ బాలికల పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లోని పదోవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ఎంఎన్అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంజిత మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు ,పాఠశాలలకు మంచి పేరు ప్రఖ్యాతను తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు .వారం రోజులలో పబ్లిక్ పరీక్షలు దగ్గరలో ఉన్నందున ఒత్తిడికి గురి కాకుండా సమయస్ఫూర్తితో చదవాలన్నారు. వార్షిక పరీక్షలు అంటే భయంతో కాదు.. బాధ్యతతో వ్రాయాలన్నారు . ఎంఎన్అర్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ బాగా చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మంచి జిపిఎస్ సాధించి ఆదర్శంగా నిలవాలన్నారు. భవిష్యత్తులో పేద మధ్యతరగతి విద్యార్థులకు పై చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే వారిని చదివిచ్చే బాధ్యత ఎంఎన్అర్ ఫౌండేషన్ తీసుకుంటానని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఫౌండేషన్ నెంబర్స్ రాజేష్, పరమేష్, జై కృష్ణ పాఠశాలల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు ,పాల్గొన్నారు.

# హనుమంతరావు సహకారం అభినందనీయం

**సొంత ఖర్చులతో ప్రజలకు త్రాగునీరు అందించడం అభినందనీయం.......**




కోదాడ టౌన్ మార్చి 13 ( ప్రజా జ్యోతి): గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌడం. హనుమంతరావు చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్, పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ప్రజలు త్రాగునీటిహొకొరకై పడుతున్న ఇబ్బందులను గమనించి ఉచితంగా ఏర్పాటుచేసిన మంచినీటి ట్యాంకర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో తాను ఇప్పటికే మంచినీటి సమస్యలను తీర్చేందుకు నిధులు మంజూరు చేశానని ప్రభుత్వానికి తోడుగా ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడం. హనుమంతరావు గ్రామంలో ఇప్పటికే తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పత్తిపాక. వెంకటేశ్వర్లు,మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, పారా. సీతయ్య,ఎంపీపీ. మల్లెల. రాణి, జడ్పిటిసి కృష్ణకుమారి,తొండాపు. సతీష్,మాజీ సర్పంచ్ గద్దల. వెంకటేశ్వర్లు, ఖలీల్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు






కొండమల్లేపల్లి మార్చి 13 ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి మండలంలోని కోల్ ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో మంత్రియ తండలో బుధవారం రోజు వెంకటేశ్వర స్వామి తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కళ్యాణంలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోల్ ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ మాడ్గుల లక్ష్మి యాదగిరి, డీ ఈ రూప్ సింగ్, డాక్టర్ రవీందర్,రామావత్ భాస్కర్ నాయక్ బాలు, లచ్చిరాం బావుజీ, వెంకటి, పాండు, రాజు, దేవేందర్,శంకర్,లచ్చిరాం, బిచ్య, నాగులు, వాలా గ్రామస్థులు పాల్గొన్నారు..

# గొల్ల కురుమల కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యేకు పాలాభిషేకం




ఆలేరు, మార్చి 13, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బుధవారం ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు ఆ సంఘం నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచు కుళ్ల నర్సింలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎన్నో ఏళ్ల చిరకాల వాంఛ గొల్ల కురుమల కార్పొరేషన్ ఏర్పాటు కు సహకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు గొల్ల కురుమల సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ ఓబీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎగ్గిడి శ్రీశైలం మాజీ ఎంపీటీసీ యాదగిరి జిల్లా నాయకులు బండ పర్వతాలు పేరపు రాములు మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ మాజీ సర్పంచ్ చీర బోయిన కృష్ణమూర్తి నాయకులు జట్ట సిద్దులు, బండి శ్రీను, కొన్నే మల్లేష్, మంగ ఐలయ్య, విద్యాసాగర్, కుళ్ళ సిద్ధులు, లక్ష్మణ్, ఆంజనేయులు తదితరులున్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ టౌన్ మార్చి 13 (ప్రజాజ్యోతి): రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణం కాపాడిన వారమవుతామని, ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చునని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని 25 వార్డు నందు తలసేమియా, డయాలసిస్ రోగుల సహాయార్థం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ నాయకులు వేముల కోటేశ్వరరావు తన బర్త్డే సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. యువకులు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తం ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈనాటి యువత సమాజం పట్ల సేవాభావనాతో ఉండటం మంచి విషయమని, ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణం నిలుపుతుందన్నారు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 25 వార్డ్ ఇంచార్జ్ చింతల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్వాల వెంకటేశ్వర్లు, చింతల లింగయ్య, కోదాటి కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, రక్తదానం చేస్తున్న యువకులు, పార్టీ కార్యకర్తలు,తదితర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు పట్టాలు పంపిణీ

**కాలనీవాసులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**




ఆలేరు, మార్చి 13, (ప్రజాజ్యోతి): 20 ఏళ్ల కలను సాకరం చేస్తూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు పట్టణంలోని బిసి కాలనీవాసులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో భాగంగా 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. గత పదేళ్ల కాలంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని, నీళ్లు, నిధుల కోసం పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకుంటే, అది కొందరికే లాభం చేకూరిందని, నిరుపేదలకు నిరాశ మిగిలిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా బీసీ కాలనీకి చెందిన 508 మంది లబ్ధిదారులకు నివాస స్థలాలను అందజేశారు. స్థానిక బీసీ కాలనీలో 20 ఏళ్లుగా నివాసం ఉంటున్న కాలనీవాసులు ఎన్నో ఏళ్లుగా తమకు ప్రభుత్వం పట్టాలు చేస్తుందన్న ఆశతో ఎదురు చూశామని, ఇప్పటికీ ఆ కల నెరవేరిందని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొందరాజు వెంకటేశ్వర్ రాజు, పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్, ఎగ్గిడి యాదగిరి, చింతలపని శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి మహేష్ తదితరులున్నారు.

## కవయిత్రి మొల్లమాంబను ఆదర్శంగా తీసుకోవాలి

**ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 13, (ప్రజాజ్యోతి) ఐదు దశాబ్దాల క్రితమే చదువుకొని రామాయణాన్ని రాసిన కవయిత్రి మల్లమాంబను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల 584 వ జయంతి ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి మాట్లాడుతూ ఆ కాలంలో మహిళలు చదువుకోవడం అత్యంత అరుదైన సంఘటన అని అన్నారు. పేద కుటుంబంలో పుట్టిన మొల్లమాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. కుమార సంగం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర వృత్తి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బచ్చులగొని గాలయ్య, కుమ్మరి సంఘం అధ్యక్షుడు చిలువేరు నరసింహ, ప్రధాన కార్యదర్శి చిలివేరు వెంకటేష్, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలివేరు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి సతీష్, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, బంధువుల బాలకృష్ణ, కొండేటి నరసింహ, జక్కిడి చంద్రారెడ్డి, కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఆర్డీఓ బదిలీ

**నూతన ఆర్డీఓగా జి.శ్రీనివాసరావు**

మిర్యాలగూడ, మార్చి 13, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ ఆర్డీవోగా పని చేస్తున్న బి. చెన్నయ్య ను జగిత్యాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాలలో పనిచేస్తున్న జి. శ్రీనివాసరావును మిర్యాలగూడ ఆర్డీవోగా బదిలీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల బదిలీల్లో ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం బదిలీల ప్రక్రియ జరిగినట్లు సమాచారం.

## రాంబాబు మృతి సంఘానికి తీరని లోటు

**-భవన నిర్మాణ కార్మికుడి మృతికి ఘన నివాళి**



హుజూర్ నగర్ మార్చి 13(ప్రజా జ్యోతి): రాంబాబు మృతి సంఘానికి తీరని లోటని సిఐటియు అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్జీవో కాలనీకి చెందిన కామేపల్లి రాంబాబు తాపీ మేస్త్రి (43) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతికి సంఘీభావం తెలుపుతూ పార్థివ దేహానికి పూలమాలవేసి సంతాపం తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని సభ్యులు అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన రాంబాబు మేస్త్రి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎంతోమంది నిర్మాణ రంగ కార్మికులు నేటికీ వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకోలేదని వారిని స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రభుత్వమే బోర్డులో పేరు నమోదు చేయించాలని, వెల్ఫేర్ బోర్డులో ప్రవేశపెట్టిన నూతన విధానాల వల్ల కార్మికులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వేలిముద్రలు పడక, పాత వెల్ఫేర్ బోర్డు కార్డులకు ఆధార్ కార్డు అప్డేట్ కాక వచ్చే సంక్షేమ పథకాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు శీలం వేణు ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న కోశాధికారి కంచుపాటి రాంబాబు ఐయితగాని నరసింహారావు, నాగేశ్వరరావు గండు వీరబాబు బుద్ధి నరసింహారావు నరేష్ కరుణాకర్ మేరా పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుతో పేద ఆర్యవైశ్యులకు ఎంతో మేలు

**ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ గెల్లిఅర్చనరవి**



హుజూర్ నగర్, మార్చి 13 (ప్రజా జ్యోతి): కార్పొరేషన్ ఏర్పాటు తో పేద ఆర్యవైశ్యులకు ఎంతో మేలు చేకూరుతుందని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గేల్లి అర్చన రవి అన్నారు.

బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకూ నిర్ణయం తీసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహచర మంత్రుల చొరవతో రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే హామీ నెరవేర్చడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య విద్యార్థులకు కార్పొరేషన్ ద్వారా వారి విద్యకు ఉపాధికి అవకాశాలు మెరుగవుతాయి అన్నారు. హామీ నెరవేర్చిన ప్రభుత్వానికి ఆర్యవైశ్యులందరూ అండగా ఉంటారన్నారు.



ప్రజాజ్యోతి కథనానికి స్పందన.....

## ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు తప్పవు

**తహసిల్దార్ కత్తుల సంఘమిత్ర**


ప్రజాజ్యోతి
కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి

మోతె మార్చి 13( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని రాంపురం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 525 లో 25 ఎకరాల తొమ్మిది గుంటల విస్తీర్ణం గల (దొరబండ) ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారు. అట్టి విషయాన్ని మార్చి10వ తేదీన కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి అనే కథనాన్ని " ప్రజా జ్యోతి "దిన పత్రికలో ప్రచురించగా రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి అని నిర్ధారణ చేసి రాసి కట్టలు, చెప్పులను తొలగించి త్వరలోనే ప్రభుత్వ స్థలం అని శీర్షిక బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సర్వే అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ కత్తుల సంఘమిత్ర హెచ్చరించారు.




## ప్రజలను మత ప్రాతిపదికన విడదీస్తున్న బిజెపి ప్రభుత్వం

**సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్రెడ్డి విమర్శ**

సంస్థాన్ నారాయణపురం, మార్చి 13, (ప్రజాజ్యోతి) : దేశ ప్రజలను మత ప్రాతిపదికన విడదీయడానికి బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్రెడ్డి విమర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నీ సిపిఐ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పల్లా వెంకట్రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందడానికి సి ఏ ఏ ను అమల్లోకి తెచ్చింది అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు కఠినంగా వ్యవహరించడంతో ఈ సిఏఏను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. సిపిఐ సీనియర్ నాయకుడు బుజ్జిని రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, నాయకులు బచ్చలగోని గాలయ్య, కే శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, దేశిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, తోకల రామ్ రెడ్డి, భీమనపల్లి గాలయ్య, మన్నె భీమారెడ్డి, సింగపంగా రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



తిరుమలగిరి మార్చి 13 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని వివిధ కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ,తుంగతుర్తి ఎమ్మెల్యే మ0దుల సామేల్ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలతో అభిషేకం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ అన్ని కులాలు వర్గాలు ప్రజలకు సముచిత న్యాయం చేస్తున్నారని అని చెప్పారు అందులో భాగంలోనే ఎన్నో సంవత్సరాలుగా కార్పొరేషన్లు లేకుండా వెనుకబాటు గురవుతున్న వివిధ కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కుల సంఘాలను ప్రోత్సహించి వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అన్నారు రాష్ట్రంలో గతంలో ఎన్నికలు ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల లోపే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని అని చెప్పారు తమ ప్రభుత్వం అనవసర వాగ్దానాలు చేయదని చెప్పారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దరవత్ జిమ్మీలాల్. మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ ,తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మూల రవీందర్ రెడ్డి ,అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ ,కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్ భాస్కర్ నాయక్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య రాపాక సోమేశ్,కృష్ణ నాయక్ వంగాల దానయ్య,రవీందర్ నాయక్ రాము గౌడ్ ఎర్ర యాదగిరి నాయిని కృష్ణ పి గణేష్ కొమ్ము ప్రవీణ్ కే రోశయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

**ఆర్యవైశ్యుల చిరకాల కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కార్పొరేషన్ ఏర్పాటుతో నిరుపేద ఆర్యవైశ్యులకు చేయూత లభిస్తుంది**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనేది ఆర్యవైశ్యుల చిరకాల కల అని దాన్ని నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు లు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు.ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత పాలకులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశు ్యలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రజా ప్రభుత్వంగా నిరూపించుకుందన్నారు. ఆర్యవైశ్యుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో బీదవైశ్య విద్యార్థులకు,వైశ్య బీద కుటుంబాలకు ఆర్థిక సహాయం కల్పించి ఆదుకునేలా కార్పొరేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే వైశ్య వర్గాలకు ఇచ్చిన హామీని నిలబెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి,మంత్రివర్గం,ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బ్రాహ్మణపల్లి మురళీధర్,నరేంద్రుని విద్యాసాగర్ రావు,వెంపటి వెంకటేశ్వరరావు,కక్కిరెనీప్రసాద్,మిట్టపల్లి రమేష్,వంగవీటి రమేష్, వంశీ,బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## 33.83 కోట్లతో బెట్టే తండాలో లిఫ్ట్ శంకుస్థాపన

**ముఖ్య అతిదులుగా మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**బుజ్జి మోతి లాల్ కృషి ఫలితం అంటున్న ప్రజలు**



పాలక వీడు, మార్చి13( ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామంలో 33.83కోట్ల తో లిఫ్ట్ శాంక్షన్ అయిన సందర్భంగా లిఫ్ట్ శంకుస్థాపన కొరకు గురువారం రోజున ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నటువంటి నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు విచ్చేయుచున్నందున ఈ కార్యక్రమమునకు సజ్జాపురం, బెట్టే తండా, కోమటికుంట, హనుమయ్య గూడెం బెట్టే గూడెం గ్రామాల ప్రజలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమంను విజయవంతం చేయాలని పత్రికా ముఖంగా పాలకవీడు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు లు మాట్లాడుతూ ఈ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్ వలన పలు గ్రామాలకు సాగునీటి కొరత తీరుతుందని, ఎన్నికల సమయంలో ఈ ప్రాంత వాసులకు చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 100 రోజులులోపే నెరవేర్చడంతో పలువురు హర్షం వ్యక్తం చేసి నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మీమా నాయక్, మీసాల ఉపేందర్ మండల నాయ కులు, ప్రవీణు, సందీప్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హద్దుమీరితే పి డి యాక్ట్ పెడతాం

**రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన డిఎస్పి**



మిర్యాలగూడ, మార్చి 13, ( ప్రజా జ్యోతి ): హద్దుమీరి ప్రవర్తించే రౌడీషీటర్లపై పి డి యాక్ట్ నమోదు చేస్తామని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బుధవారం మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ లను స్టేషన్ కి పిలిపించి ముందుగా సి ఐ నాగార్జున వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయకూడదని హెచ్చరించినారు.అనంతరం వారిని డి.ఎస్.పి కార్యాలయంలో హాజరు పరచగా, డి ఎస్ పి రాజశేఖర్ రాజు రౌడీ షీటర్ లను గట్టిగా హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారాలలో గాని, సమావేశాలలో గాని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడ్డ పిడి యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు.ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందని పోలీసు వారు ఏ సమయంలోనైనా వారి నివాసంలో చెక్ చేస్తారని, ఏమైనా అవంతరాలు కల్పించిన, దౌర్జన్యానికి పాల్పడ్డ చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.




## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

నార్కట్ పల్లి మార్చి 13( ప్రజా జ్యోతి) విద్యార్థులు ఏకాగ్రతతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలనిఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం మాంద్ర గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఆయన పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిట కృష్ణయ్య, డి .సరోజినీ దేవి, సిహెచ్ శ్రీనివాస్, ఎండి ఖదీర్, పి. కృష్ణమూర్తి, జే. వెంకన్న, ఎండి హమీద్, మరియు సంస్థ సభ్యులు లెనిన్, శ్రీకాంత్, ఎల్లా చారి, లింగస్వామి, అర్జున్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బుధవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ అధికార హొదాలో రాజకీయ హొదాలలో అలాగే ఉపాధ్యాయ వృత్తిలో పలు రంగాలలోని పాత్రలను పోషించి వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అలాగే ఉపాధ్యాయుల పాత్రలో తోటి విద్యార్థులకు బోధన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రోగ్రాంలో విద్యార్థులు మాట్లాడుతూ ఒక్కరోజు తమ అనుభవాన్ని పంచుకున్నారు.



ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి ఉపాధ్యాయ బృందం కళావతి వరలక్ష్మి శృతి ఉమా అర్చితా కుసుమాంజలి భాగ్యలత వెన్నెల సంధ్యారాణి ధనలక్ష్మి స్వప్న స్పందన భానుచంద్రిక కీర్తన భావన మోబిన్ సోనీ శివాని తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన: కీసర సంతోష్ రెడ్డి

మోతె మార్చి 13( ప్రజాజ్యోతి): బుధవారం మోతె మండల పరిధిలోని నామవారం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకులు కేశబోయిన మల్లయ్య కుమారుడి వివాహ వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నామవరం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల హామీలన్నీ కాంగ్రెస్ నెరవేరుస్తుంది

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలన్నీ నెరవేరుస్తుంది అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సోనియాగాంధీ చెప్పిన 6 గ్యారెంటిలలో ఒకటి టోకటిగా అమలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. వచ్చే 5 ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిలను కోటీశ్వరురాలు చేసేందుకు మహిళ శక్తి పథకం ఏర్పాటుకు ప్రణాళికలను రూపొందిస్తున్నది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం కార్పొరేషన్లకు విధులను నిధులను ఏర్పాటు చేసి బీసీ కులాల అభ్యున్నతికి తోర్పడుతున్నదని అన్నారు. భారతీయ చేనేత సాంకేతిక శిక్షణ సంస్థ పోచంపల్లి కేంద్రంగా ఏర్పాటు చేయాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ,బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కుడికాల సృజన,కాంగ్రెస్ పార్టీ నాయకులు కడవెరు వెంకటేష్,తడక గౌరీ శంకర్,అంకం పాండు, మంగళపల్లి రాజా రమేష్, సురపల్లి రాము,రుద్ర చందు, సీత కృష్ణ,అటిపాముల నగేష్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు అంజమ్మ ,పట్టణయువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్,యువజన కాంగ్రెస్ నాయకులు అదేపు అరవింద్,అంబటి సాయి,పెంట నవీన్,కస్తూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అడ్వకేట్‌గా లా పట్టా పొందిన ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,మార్చ్ 13 (ప్రజాజ్యోతి): భువనగిరి జిల్లా కేంద్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌లో లా డిగ్రీ,పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎడమ,ప్రవీణ్ సభ్యత్వం తీసుకున్న, సందర్భంగా, భువనగిరి,నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సభ్యత కార్యక్రమంలో పాల్గొని బార్ అసోసియేషన్ సభ్యులతో కాసేపు చర్చించారు. అనంతరం ప్రవీణ్ ను సన్మానించి ఈ సందర్బంగా మాట్లాడారు అతి చిన్న వయసులో కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తూ లా పట్టా పొందడం సంతోషకరమైన విషయమని. అలాగే,పేదవారికి ఉచితంగా సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్ రెడ్డి,ఏ.పీ.పీ గుండ్ల స్వామి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు అడ్వకేట్లు విద్యాసాగర్ ఎండీ.వసీం,వర్మ, ఇతరులు పాల్గొన్నారు




## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తిరుమలగిరి మార్చి 13 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివిధ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సామ ఆంజనేయులు గజ్జి ఉపేందర్ తునికపాటి రాంబాబు రాపాక సోమేష్ దామర కృష్ణమూర్తి దారం వెంకన్న తాటిశెట్టి రమేష్ పాలెపు చంద్రశేఖర్ గుండా భాస్కర్ ఇమ్మడి అంజయ్య ఇమ్మడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే.. మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి.

**త్రాగునీరు కోసం పైపులైన్లు శంకుస్థాపన**



మోతె మార్చి 13( ప్రజాజ్యోతి ):మండల పరిధిలోని గోల్ తండా గ్రామంలో నీటి సమస్యను గుర్తించి త్రాగు నీటి ఎద్దడి రాకుండా ఉండాలనే ఆకాంక్షతో నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు , కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మంజూరు చేసిన పైపు లైన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ ప్రారంభించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి మెజారిటీ సీట్లు ఇచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ బసవ లింగేశ్వర స్వామి రథోత్సవం

**భక్తి శ్రద్ధలతో మహిళల కోలాట నృత్యాలు**





భూదాన్ పోచంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బసవ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజున ముక్తాపూర్ గ్రామంలో రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మహిళల కోలాట నృత్యాలు అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు మైపాల్ రెడ్డి ధర్మకర్తలు వనం లక్ష్మణ్ కర్నాటి పురుషోత్తం సిద్ధగోని మహేష్ గౌడ్ మద్ది మధుసూదన్ రెడ్డి నోముల యాదిరెడ్డి మైసగొని మహేష్ గౌడ్ కొండమడుగు చంద్రయ్య కప్పల ప్రేమ్ కుమార్ జింకల స్వరూప ఒంటెద్దు యాదయ్య అర్వపల్లి శేఖర్ గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి మార్చ్ 13 ప్రజా జ్యోతి న్యూస్ : భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీలో 1వ వార్డ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాలడుగు నర్సింహమ్మ అక్మికంగా చనిపోవడంతో వారి కుటుంబ, సభ్యులకు మాజీ కౌన్సిలర్జిల్లా గ్రంధాలయం డైరెక్టర్.ఫౌండేషన్ చైర్మన్. పోలిశెట్టి అనిల్ కుమార్ పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 10000/-పది వేల రూపాయలు వారి భార్యకు అందజేసి, మనోధైర్యం కలిపించడం జరిగింది.అదే విధంగా అర్బన్ కాలనీలో లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబనికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోకల యాదగిరి,బాలకృష్ణ ముత్యాలు. నరేష్. సతీష్ బాలు తదితరులు పాల్గొన్నారు

## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



అడ్డగూడూర్ మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండలం కొండంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు గొలుసుల వెంకన్న ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధర్మవే%శీ%ధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్లు మేఘరెడ్డి, మహేంద్రనాథ్, మాజీ ఎంపిటిసీ కన్నెబోయిన ఎలేందర్, కొండంపేట మాజీ సర్పంచ్ ఇటికాల కుమార్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షు డుగొలుసుల శ్రీను, బిఆర్ఎస్ నాయకులు ఉప్పలయ్య, యాదయ్య, జనార్దన్ రెడ్డి, కన్నీబోయిన మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల కార్పొరేషన్ ఏర్పాటు ఆమోఘం

**యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి అంకం పాండు**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 14 కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చరిత్రలోనే గొప్ప నిర్ణయం అని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి అంకం పాండు హర్షం వ్యక్తం చేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ప్రజాజ్యోతి పత్రికతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలీల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయడం సంతోషదాయకని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వంకి జిల్లా పద్మశాలి సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.


# టిఎన్‌జిఓఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట జిల్లాకు అవార్డులు రావడంలో ఉద్యోగుల పాత్ర కీలకం**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు**



సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 13(ప్రజాజ్యోతి):ఉద్యోగులు ఐక్యతగా పనిచేస్తూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ మెరుగైన సేవలందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని టి ఎన్ జి ఓ ఎస్ డైరీ,క్యాలెండర్ లను అదనపు కలెక్టర్ రెవెన్యూ లత తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు విధులలో మెరుగైన సేవలందిస్తున్నారని అన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం లో తమవంతు కృషి చేస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.జిల్లాకు అవార్డులు అందుతున్న తరుణంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె జానిమియా,కార్యదర్శి దున్న శ్యామ్,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్



అడ్డగూడూరు మార్చి 13 ప్రజా జ్యోతి న్యూస్ ః: అడ్డగూడూరు మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శంకుస్థాపన చేసి తదనంతరం అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లి గ్రామంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిపాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను పరిశీలించారు విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించి రేపటి భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులే కాబట్టి 100% ఉత్తీర్ణత ఈ పాఠశాల విద్యార్థులు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావచ్చని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య,ఎమ్మార్వో శేషగిరిరావు, అడ్డగూడూరు ఎంపీటీసీ పెండల భారతమ్మ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్,కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్.ఓ సరిత,ఉపాధ్యాయ సిబ్బంది,స్థానిక నాయకులు చేడే చంద్రయ్య,విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి,పాశం సత్యనారాయణ,పాండు, సాగర్,తదితరులు పాల్గొన్నారు కంచనపల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో ఆరోగ్య ఉప కేంద్రానికి,10 లక్షలతో సి.సి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన స్థానిక నేతలచే నిర్వహించారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**మున్నూరు కాపులకు కార్పొరేషన్ కేటాయింపు హర్షినియం**

**ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట.**

సూర్యాపేట ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని మున్నూరు కాపు సంఘం నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు.మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల బలోపేతానికి అభివృద్ధికి కృషి చేస్తుందని



తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్నూరుకాపు సంక్షేమానికి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయడాన్ని తామంతా స్వాగతిస్తున్నామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతుందన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరు కాపులను విస్మరించిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.రాజకీయాలు కేవలం ఎన్నికల సందర్భంలోనే అని పాలన సమయంలో అంతా ఒక్కటే అనే భావంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లల రమేష్ నాయుడు,నిద్ర సంపత్ నాయుడు,రామసాని సుధాకర్,కడియం శ్రీనివాస్,కొత్తపల్లి ప్రసాద్,మట్టపల్లి ప్రసాద్, మిర్యాల కృష్ణమూర్తి,గాలి శ్రీనివాస్ నాయుడు,తోట శంకర్,పిట్టల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ ప్రాంత నిరుద్యోగులకు అందుబాటులో కేఎన్ బీ అకాడమీ






కోదాడ రూరల్ మార్చి 13 (ప్రజా జ్యోతి ): అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన నగరాలకు దీటుగా కే ఎన్ బి కోచింగ్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం ... కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ కోదాడ ప్రాంత పేద మధ్యతరగతి నిరుద్యోగులు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలో స్థానికంగా పోటీ పరీక్షలకు ఉద్యోగాల ఎంపికలకు కే ఎన్ బి అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్డు శ్రీనివాస థియేటర్ ఎదురుగా ఉన్నత విద్యావంతులు విషయ నిపుణులు కుడుముల సాయి పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కే ఎన్ బి అకాడమీని ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులో ఉన్న ఉన్నత ప్రమాణాలు కలిగిన ఈ కోచింగ్ అకాడమీని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోదాడ వంటి గ్రామీణ ప్రాంతంలో అందుబాటులో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సంకల్పం చేసిన నిర్వాహకులను అభినందించారు. అందుబాటులోకి ఉన్నత ప్రమాణాలు కలిగిన అకాడమీ అందుబాటులోకి రావడం ద్వారా నిరుద్యోగులకు సమయం డబ్బు ఆదా అవుతాయన్నారు నిర్వాహకులు కుడుముల సాయి పవన్ మాట్లాడుతూ తమ అకాడమీలో కోచింగ్ తీసుకున్న వారికి నూరు శాతం ఉద్యోగాలు గ్యారెంటీ అని హామీ ఇచ్చారు. ఉద్యోగాలకు సంబంధించి అన్ని రకాల సబ్జెక్టులను విషయ నిపుణులచే బోధించడమే కాకుండా ప్రణాళికయుతంగా ప్రతిరోజు పరీక్షలు నిర్వహించడం సందేహాలు నివృత్తి చేయడం జరుగుతుందన్నారు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథం తో ఈ అకాడమీ ఏర్పాటు చేశామన్నారు ఎంతోమంది మార్గదర్శకం లేక ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగులకు మార్గదర్శకంగా ఉండేందుకు కే ఎన్ వి అకాడమీ స్థాపించినట్లు తెలిపారు కోదాడ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు అకాడమీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు తరగతులు ప్రారంభమవుతున్నాయని పూర్తి వివరాలకు అకాడమీలో సంప్రదించాలని తెలిపారు. కంప్యూటర్ రంగంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు



# గుడి తండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

కొండ మల్లేపల్లి మార్చి 13 ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి మండలంలోని గుడి తండా ప్రాథమిక పాఠశాలలో లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంచుకున్న ఉపాధ్యాయ, రాజకీయ శాఖలను సమర్థవంతంగా ఒక్కరోజు పాలనలో కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో ఎలాంటి కల్మిషం లేకుండా విద్యను బోధించడం అందరిని కనివిందు చేసింది. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, ఉన్నత చదువులు చదివి పాఠశాలకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# మద్యానికి బానిసై,భార్యను హత్య చేసిన కేసులో నిందితుడు భర్తకి జీవిత ఖైదు మరియు జరినామా

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్**



కొండమల్లేపల్లి మార్చి 13 ప్రజా జ్యోతి: మద్యానికి బానిసై, భార్యను హత్య చేసిన కేసులో భర్తకు గౌరవనీయ ఫ్యామిలీ కోర్టు కమ్ 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి, నల్గొండ శ్రీ డి.దుర్గ ప్రసాద్ అండర్ సెక్షన్ 302 ఐపిసి ప్రకారం జీవిత ఖైదు మరియు రూ. 5000/- జరిమానా చెల్లించడంలో విఫలమైతే (06) నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. కొండమల్లెపల్లి మండలం హార్య తండా కి చెందిన నేనవత్ తౌర్య రెండవ కూతురు విజయను పెద్దవూర మండలం చింతపల్లి తండాకు చెందిన జఠావత్ శ్రీను కి 2009 సంవత్సరంలో వివాహం జరపగా వీరికి వివాహ జీవితం కొంత కాలం సాఫీగా జరిగి ఒక కుమారుడు కలిగాడు. అనంతరం కొంత కాలం తరువాత జటావత్ శ్రీను మద్యానికి బానిసైన ఏమి పని చేయకుండా తిరుగుతూ తరుచూ గొడవ పడుతుండగా బార్య విజయ బరించలేక తన తల్లి గారి ఇంటి వద్దకు వెల్లి జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలో పలు మార్లు పంచాయితీ పెట్టిన శ్రీను వైఖరిలో మార్పు రాలేదు.పలితం లేకపోవడంతో విజయ తల్లిగారి ఇంటి వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నది.

ఈ క్రమంలో శ్రీనుకు తన బార్య విజయ పైన కక్ష్య పెంచుకొని తేది 31-10-2021 రోజున హార్య తండాలో వ్యవసాయ క్షేత్రం వద్ద పనికి వెళ్లిన క్రమంలో విజయను భర్త శ్రీను విచక్షణ రహితంగా పదునైన ఆయుధం నరికి చంపాడు. తేది 1-11- 2021 రోజున తన తండ్రి నేనవత తౌర్య కొండమల్లెపల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుని పైన అండర్ సెక్షన్ 302 ఐపిసి ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం సరిఅయిన ఆధారాలు కోర్టుకి సమర్పించగా నేడు విచారణ అనంతరం నిందితుడికి జీవిత ఖైదీ మరియు జరినామ విధించడం జరిగిందని తెలిపారు.ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి



ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ వై.రవీందర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రస్తుత సిఐ ధనుంజయ, రామూర్తి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏపిపి జవహర్ లాల్, సీడీవో ఆర్.జగన్, సిహెచ్.ప్రవీణ్ కుమార్, లైసెనింగ్ ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ పి.నరేందర్, పిసి ఎన్.మల్లికార్జున్ గార్లను జిల్లా ఎస్పీ గారు అబినందిచినారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించాలి

**కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి**
**ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి**
**ఉపాధి హామీ పనులు విస్తృతంగా చేపట్టాలి**
**తెల్ల రేషన్ కార్డు లేని పేదలందరికీ సబ్సిడీ గ్యాస్,ఉచిత కరెంటు ఇవ్వాలి**
**ఆరు గ్యారంటీ స్కీములు వెంటనే అమలు చేయాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్**



మఠంపల్లి మార్చి 13 ప్రజా జ్యోతి : తీవ్రవర్షాభావ పరిస్థితుల వల్ల ఎగువ ప్రాంతాల నుండి నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రాకపోవడం మూలంగా సాగర్ఎడమ కాలువ,నీళ్లు రాకపోవడంతో హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలలో లక్షలాది ఎకరాలలో వరి పంట పూర్తిగా ఎండిపోయిందని,ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ హుజూర్ నగర్ ప్రాంతంలో తీవ్ర వర్షా బావ పరిస్థితుల మూలంగా జలాశయాలలో నీరు లేకపోవడంతో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో నీళ్లు విడుదల చేయకపోవడంతో రైతాంగం నాటుబెట్టిన లక్షల ఎకరాల పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు 20వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లాలో అనేక మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.కరువులో రైతులను,వ్యవసాయ కార్మికులను, చేతి వృత్తుదారులను ఆదుకునేందుకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులను, చిన్న,సన్న కారు రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం గ్రామాలలో విస్తృతంగా ఉపాధి హామీ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.కూలీలను ఆదుకునేందుకు ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించి,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెల్ల రేషన్ కార్డులు లేకజిల్లాలో వేలాది కుటుంబాలుసబ్సిడీ గ్యాస్,ఉచిత విద్యుత్ కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన పేదలందరికీ ఉచితంగాసబ్సిడీ గ్యాస్,ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారని ఆచరణలో మాత్రం ఈ పథకాలు అమలు కావటం లేదని ఆరోపించారు.జిల్లాలో వేలాది కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోవడంతో పథకాలు అందక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయిస్తామని, భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదన్నారు.తక్షణమే ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,రైతు సంఘం జిల్లా నాయకులు శాగం రెడ్డి జగన్మోహన్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, సోమపంగా జానయ్య,నారసాని వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి,పొడిశెట్టి రాము,రైతు సంఘం మండల కార్యదర్శి కె.వెంకట్ రెడ్డి, నాయకులుఇరిగల వెంకట్ రెడ్డి, మోదుగు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి మార్చి 13 ప్రజా జ్యోతి:మఠంపల్లి మండలం యతావకిల్ల గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయల సీసీ రోడ్డును బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలకు మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గంలోని ఓ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటిపులి శ్రీను,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ టెన్త్ విద్యార్థుల వీడ్కోలు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్లో నైన్త్ క్లాస్ విద్యార్థులు టెన్త్ క్లాస్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమాదేవి మాట్లాడుతూ పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత కమల కుమారి హరిత అన్వర్ సుల్తానా రమాదేవి హిమబిందు నిర్మల కవిత సుబ్బారావు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా

**ఘనంగా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం**

హుజూర్ నగర్ మార్చి13(ప్రజా జ్యోతి): నియోజక వర్గ పరిధిలోని గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, డీఈవో,ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు డీఈవోగా ఎ సాత్విక్,ఎంఈవోగా ఎల్ ఉపేందర్ పాఠశాలను సందర్శించి పరిశీలించి, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది.అలాగే పాఠశాల హెచ్ఎంగా శ్రీవిద్య తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం సైదా నాయక్, ఉపాధ్యాయురాలు రజిత విద్యార్థులను అభినందించారు స్థానిక మాజీ సర్పంచ్ పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఇంత చిన్న వయసులో వివిధ హోదాలలో చూస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉందని ఇంతటి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకి ఎటువంటి అవసరాలు ఉన్న తనని సంప్రదించమని అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగేంద్రబాబు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ మరియమ్మ అంగన్వాడి టీచర్ సుగుణ,ఆయా నరసమ్మ విద్యార్థిని, విద్యార్థులు,తల్లిదండ్రులు పాఠశాల,గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి


**ఎన్నికల టీమ్‌లు సమన్వయంతో పని చేయాలి**
**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 13 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల టీములు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్. వెంకటరావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో లోక్‌సభ ఎన్నికలపై కలెక్టరేట్‌లోని అన్ని శాఖల సిబ్బందికి మోడల్‌కోడ్,సి- విజిల్, సువిధ, మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్,మీడియా సెంటర్, ఈవీఎం మేనేజ్ మెంట్ తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యాక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బీఎస్.లతతో కలిసి పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని శాఖల సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరు సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల విభాగం ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ అప్‌డెట్స్ అన్ని శాఖలకు తెలపాలన్నారు.అదే విదంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్‌లు, టాయిలెట్స్, విద్యుత్,త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు ఉండాలని ఆ దిశగా ఏర్పాటు చేయాలన్నారు. సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్,ఏజెంట్స్ చేసే పనులు,పోలింగ్ సరళి ని వెబ్ క్యాస్టింగ్ చేయవలసి ఉంటుందని అందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఫారం 12డి ద్వారా 85 సంవత్సరాలు ఉన్న వయ్యో వృద్దులు,వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన రోజు నుండే మోడల్‌కోడ్ అమలు లో ఉంటుందని ఈ విషయా న్ని సిబ్బంది గుర్తుంచుకోవా లని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ట్రైనింగ్ అధికారులు విప్పర్ల రమేష్, సిహెచ్ శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి,ఎన్నికల పరివేక్షకులు శ్రీనివాస రాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలిక సాధికారత కార్యక్రమాలు

మునగాల మార్చి 13 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలిక సాధికారత కార్యక్రమాలలో భాగంగా అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఆదర్శ పాఠశాల మునగాల పీఎం శ్రీ స్కూలుకు ఎన్నికైన సందర్భంగా ఎస్ ఎస్ ఏ ఆధ్వర్యంలో బాలికల యొక్క విద్య నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకొని వ్యక్తిత్వ, వికాస, ఆర్థిక, అక్షరాస్యత ,లీగల్, ఆరోగ్య, పరిశుభ్రత, సైబర్ క్రైమ్ అంశాలపై వివిద డిపార్ట్మెంట్ల నుండి పాఠశాలలకు విచ్చేసిన భక్తుల ద్వారా పిల్లలను చైతన్యపరిచే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా పి నవ్య శ్రీ (కోదాడ కోర్టు ఎగ్జామినర్), మునగాల స్టేట్ బ్యాంక్ మేనేజర్ జులియన, కాసాని కళ్యాణి (అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్), జానీ మియా (హెడ్ కానిస్టేబుల్) డాక్టర్ పూజ పాల్గొన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ ఎం. సాయి ఈశ్వరి (చైర్మన్) గా, డాక్టర్ ప్రసన్నకుమారి (కన్వీనర్) గా వ్యవహరించారు.








## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా దుంపల మురళీధర్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):అవినీతి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజమల్లయ్య అన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్,కన్వీనర్ దిడ్డి సుధాకర్,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ అన్సారీ ఆదేశాల మేరకు ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి గ్రామానికి చెందిన దుంపల మురళీధర్ రెడ్డినీ నియమిస్తూ బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నియమక పత్రం అందజేసి మాట్లాడారు.దేశంలో అవినీతి రహిత పాలనను అందించేందుకు కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ అతి కొద్దికాలంలోనే జాతీయ పార్టీగా అవతరించిందన్నారు.ఢిల్లీ,పంజాబ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆప్ పార్టీ ప్రజలకు మెరుగైన విద్యా,వైద్య సేవలు అందిస్తుందన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.నూతనంగా నియమితులైన జిల్లా అధికార ప్రతినిధి దుంపల మురళిదర్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవంతో జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ నీ పటిష్టపరిచి అరవింద్ కేజ్రీవాల్ ను భవిష్యత్ ప్రధానిగా చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కెళ్ళపల్లి శ్యాంకుమార్,ప్రధాన కార్యదర్శి మెరుగు విక్రమెండ్ కుమార్,కోశాధికారి గ్యార అంజయ్య,యూత్ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి ప్రశాంత్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జిల్లా శ్రీనివాసు,జాయింట్ సెక్రెటరీ సుంచు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురి కాకుండా ఉపాధి పనులు ఉదయం పూట చేయాలి -ఎంపిడిఓ శేషగిరిశర్మ



మిర్యాలగూడ,మార్చి 13,( ప్రజా జ్యోతి ): ఉదయం 9గంటల లోపు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులను కూలీలు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ కోరారు. బుధవారం మిర్యాలగూడ మండలం బొట్యాగానితండాలో ఉపాధి పనులను పరిశీలించారు. రామావత్ సూరమ్మ పొలం నుండి ఫీడర్ ఛానల్ పూడిక తీసే పనులను పరిశీలించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మండుతున్న ఎండలలో పని చేసి వడదెబ్బకు గురి కావద్దని, ఉదయం పూట పనులు చేసుకోవాలని ఆయన కూలీలకు సూచించారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని కోరారు. కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ ఎస్ పాకెట్లు అంద జేయాలని కోరారు. కనీసం 272రూపాయలకు తక్కువ కాకుండ పనులు చేయాలని కోరారు. అదేవిధంగా కిష్టాపూర్ గ్రామపంచాయతీలోని హరితహారం నర్సరీ ని ఎంపీడిఓ పరిశీలించి మొక్కలు ఎండి పోకుండా కాపాడాలని సిబ్బందిని కోరారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వరి, సిబ్బంది ఉన్నారు.

# మద్యం మత్తులో రోడ్డు ప్రమాదం జరిగితే 10 సంవత్సరాల జైలు శిక్ష

**సామర్థ్యానికి మించి రవాణా చేయడం నేరము,ప్రమాదం.**
**అజాగ్రత్త వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు.**
**ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్త పాటించడం ముఖ్యం.**
**రెండు రోడ్డు ప్రమాదాల కేసుల్లో నిందితులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు.**
**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు వాహనదారుల,ప్రజల అజాగ్రత్త వల్లనే ఎక్కువగా నమోదవుతున్నాయని,వాన దారులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు మరియు రోడ్డు నియమ నిబంధనలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపినారు.ప్రమాదాలకు గల కారణాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి లోపాలను సవరిస్తున్నామని అన్నారు.సూర్యాపేట జిల్లాలో అన్ని రహదారులపై 2023 సంవత్సరం జనవరి నేలనుండి ఇప్పటి వరకు 687 రోడ్డు ప్రమాదాలు సంభవించాయి,ఇందులో 302 మంది మృత్యువాత పడగా 646 మంది క్షతగాత్రులు అయ్యారు, ఈ గణాంకాలు కలవరపాటు పెడుతున్నాయని, ప్రజలు వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండి రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని,ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చు అని ఎస్పీ తెలిపినారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు అని కోరినారు.రోడ్డు ప్రమదాలకు కారణం అయిన వారికి జైలు శిక్షలు పడుతున్నాయి,మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదానికి కారకులైతే గరిష్ఠంగా 10 సం.ల వరకు జైలు శిక్షలు పడతాయని ఎస్పీ తెలిపినారు.సూర్యాపేట రూరల్,సూర్యాపేట పట్టణ పరిధిలో జరిగిన తీవ్రమైన రోడ్డు ప్రమాదాలలో నిందితులకు 1 సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది అని ఎస్పీ ఈ సందర్భంగా తెలియ చేశారు.ఎక్కువగా మానవ తప్పిదాలు,నిర్లక్ష్యం, అజాగ్రత్తవల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలను నివారించడం ప్రతిఒక్కరి బాధ్యత.సామర్థ్యానికి మించి రవాణా చేయడం,మద్యం తాగి వాహనం నడపడం నేరం అని తెలిపినారు.

**రోడ్డు భద్రత నియమాలు, పోలీసు సూచనలు పాటించాలి**

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు. హెల్మెట్,సీటు బెల్ట్ విధిగా ధరించాలి.అధికవేగం తో వాహనం నడపవద్దు.వాహన సామర్థ్యానికి మించి రవాణా చేయవద్దు.రాంగ్ పార్కింగ్,రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దు.ట్రిపుల్ రైడింగ్, బైక్ రేసింగ్ చేయవద్దు.గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించవద్దు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు.రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయవద్దు.రైతులు రోడ్లపై ధాన్యం పోయవద్దు.ట్రాక్టర్ దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావొద్దు.పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు.నిద్రమత్తులో డ్రైవింగ్ చేయవద్దు.

## గ్రామ భారతి ఆవాస కేంద్రం ఆకస్మిక తనిఖీ

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు అంజన్ రావు**



మఠ్రిగూడెం,13(ప్రజాజ్యోతి):రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు పొనుగోటి అంజన్ రావు మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ భారతి ఆవాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అక్కడ విద్యార్థులకు విద్య, వీరికి అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనం, అన్నీ కూడా సరిగా అందుతున్నాయని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడి విద్యార్థులకు బాలల హక్కుల పై అవగాహన ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కూడా మా దృష్టికి తీసుకొచ్చి, సంప్రదించాలని అన్నారు. మంచి చదువులు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని, మీ చదువు తోటి మీ కుటుంబ సభ్యులకు కాకుండా మీ ఊరికి, పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ ఉదయం 8:30 నిమిషాలకు పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఉన్నందున విద్యార్థిని, విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు ఇక్కడ విద్యార్థులు తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం కలిపి మొత్తంగా 61 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సమయంలో ఉపాధ్యాయులు ఎవరు కూడా రాలేదని విద్యార్థులు సమాధానం తో ఒక్కసారిగా అవక్కయ్యారు. వెంటనే క్లాస్ కి సంబంధించిన ఉపాధ్యాయులును ఫోన్లో సమయానికి కచ్చితంగా రావాలని సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు.విద్యార్థులతో అరగంట క్లాస్ రూమ్ లో ఆప్యాయంగా పలకరించి పలు సూచనలు సలహాలను చేశారు. ప్రతి ఒక్కరూ బాలల హక్కుల కమిషన్ పై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు బాగా చదువుకోవాలని ప్రతి ఒక్కరూ మెరిట్ పొందేలాగా భవిష్యత్తులో ముందుకెళ్లాలని, భవిష్యత్తులో కూడా నా నుండి మీకు చదువు కొరకై ఎలాంటి ఇబ్బందులు లేకుండా నా దృష్టికి వచ్చినట్లయితే మీకు కచ్చితంగా సహాయ సహకారాలు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.ఈ స్పెషల్ క్లాసుల నేపథ్యంలో 8:30 గంటల సమయంలో మీరందరూ ఉదయం అల్పాహారం చేసే వస్తున్నారని అడిగిన ప్రశ్నకు విద్యార్థులు ఎవరు కూడా మేము టిఫిన్ చేయకుండానే వచ్చాము సార్ అన్నారు. దీంతో వెంటనే స్పందించి ఈ స్పెషల్ క్లాసులు ఉన్నన్ని రోజులు మీకు ఉదయం టిఫిన్ నా వ్యక్తిగత ఖర్చులతోటి మీకు ఏర్పాటు చేయిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో సమస్యలు పరిష్కరించాలి

**24వ వార్డు బీజేపీ కౌన్సిలర్ డిమాండ్**



భువనగిరి,మార్చ్ 13 (ప్ర జా జ్యోతి ):భువనగిరి పురపాలక సంఘంలో, ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో భువన గిరి, పట్టణంలోని వివిధ సమస్య ల, పరిష్కారం కోసం అధికా ర పార్టీ నాయకులు ,అధికా రులు స్పందించి చర్యలు తీసుకో వాలని భారతీయ జనతా పార్టీ తరుపున కోరడం జరిగింది.వెంటనే ప్రజల సౌకర్యార్థం,భువనగిరి ఎల్లమ్మ తల్లి గుడి వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది, లేదా స్థలం,కేటాయిస్తే భారతీయ జనతా పార్టీ తరుపున మరుగుదొడ్లు నిర్మిస్తామని చెప్పడం జరిగింది. మరియు,భువనగిరి పట్టణంలో డ్రైన్ సమస్యను వెంటనే పరిష్క రించాలి,ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు మంజూరు చేయకపోయినా కలెక్టరేట్ లో జరుగు కార్య క్రమాలకు భువనగిరిపురపాలక సాధారణ నిధులు కేటాయిం చడం సరికాదని డిమాండ్ చేసారు.అదేవిధంగా వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య రాకుండా చూడాలని సూచిం చడం జరిగింది.పట్టణం లోని అన్ని వార్డులకు సమానమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భారతీయ జనతా,పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు కౌన్సిలర్ రత్నపురం బలరామ్,ఉదరి లక్ష్మి, నల్లమాస సుమా,జనగాం కవిత,బొర్రా రాకేష్ పాల్గొన్నారు.

## కమ్మ సామాజిక వర్గానికి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయకపోవడం బాధాకరం

**వేమూరి సత్యనారాయణ.**

మునగాల మార్చి 13 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయకుండా విస్మరించడం బాధాకరమని కోదాడ నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అదికారంలోకి రావడానికి క్రియాశీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర కమ్మ రాజకీయ ఐక్యవేదిక బాహాటంగా మద్దతు ప్రకటించి అండగా నిలిచిన సామాజిక వర్గానికి ఇలా కార్పొరేషన్ ను ఏర్పాటు ప్రక్రియను విస్మరించడం బాధాకరమని, అన్ని రకాలుగా సమాజానికి సేవలు అందిస్తూ సమాజ సేవలో ముందుంటు రాజకీయాలలో చురుకుగా ఉంటు వ్యవసాయం లో మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తున్న కమ్మ కులంలో ఉన్న పేద కుటుంబాలను ఆర్థికంగా వెనకబడి ఉన్న వారికి ఉపయోగపడే లాగా వెంటనే కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేసి అండగా నిలవాలని, అదే విధంగా త్వరలో జరగనున్న పార్లమెంటు



ఎన్నికలలో కనీసం రెండు స్థానాలను కేటాయించాలని వివిధ కార్పోరేషన్ పదవులలో ఇతర నామినేట్ పోస్టులలో అవకాశం ఇవ్వాలని ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇతర మంత్రి వర్గ సభ్యులతో పాటు రాజకీయ ఐక్య వేదిక సంఘం పెద్దలు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

# ప్రజా బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

హాలియా,మార్చి13(ప్రజా జ్యోతి) : ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ తీసుకుని నిర్ణయం పట్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం హాలియా ప్రధాన సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ప్రజా బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆర్యవైశ్య కుటుంబాలకు ఎంతో లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు అండగా ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య



సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చీదళ్ళ లింగయ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్తమాస్ శ్రీనివాస్, చిట్టిప్రోలు యాదగిరి,వెంపటి శ్రీనివాస్,పాంపాటి శ్రీనివాస్,కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఊరే వేణు,వీరమల్ల కృష్ణయ్య, మంచుకొండ



శ్రీనివాస్,డీలర్ శ్రీనివాస్,మంచుకొండ శ్రీను, మండల యూత్ ప్రెసిడెంట్ బచ్చు వెంకన్న,కొండూరు శోభన్ బాబు, గణేష్ పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జీరో బిల్లు కోసం జనాల అవస్థలు

## ప్రజాపాలన సేవా కేంద్రాల్లో బారులు తీరిన ప్రజలు

నిడమానూరు, మార్చి13,(ప్రజాజ్యోతి):మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద మండల వ్యాప్తంగా గృహజ్యోతి జీరో కరెంటు బిల్లు కోసం ధరఖాస్తు దారులు బారులు తీరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు 200లలోపు యూనిట్లు వచ్చిన వారికి ఉచిత విద్యుత్ ప్రకటించింది. కాగా ప్రజలు ప్రజాపాలన ఆరు గ్యారెంటీ గ్రామసభలో పథకాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. తదనంతరం గల నెల మీటర్ రీడింగ్ సమయం విద్యుత్ శాఖ అధికారులు వివరాలు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న వారందరికి మార్చి నెల జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. కొద్దిమందికే 200ల యూనిట్లలోపు వారికి జీరో కరెంటు బిల్లు రాగా చాలా మందికి రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీరో బిల్లు రాని వారు కంగారు పడవద్దని రేషన్ కార్డు ఉండి ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న వారి స్థానిక మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాలన కౌంటర్లో తిరిగి ధరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జీరో బిల్లు రాని పేదలు అనేక మంది మండల పరిషత్ కార్యాలయానికి బారులు తీరారు. తెల్ల రేషన్ కార్డు జీరాక్స్, ప్రజాపాలన రసీదు జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, కరెంటు బిల్లు జీరాక్స్ లతో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో అందించారు. అయితే అలా ధరఖాస్తు ఇచ్చిన వారికి ఓటీపీ వస్తుందని తద్వారా వివరాలు నమోదు చేయడం జరుగుతుందని చెబుతున్నప్పటికి ముందుగా ధరఖాస్తులు ఇచ్చిన లబ్దిదారుల్లో ఓటీపీలు రాక గందరగోళం నెలకొంది. దీంతో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద జనాలు బారులు తీరారు. జీరో బిల్లు రాని వారి ఇప్పటి వరకు సుమారు 650ల ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ గుర్రం వెంకటేశం తెలిపారు. దీనిపై అధికార యంత్రాంగం జీరో బిల్లురాని వారికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, లేకుండా కరెంటు బిల్లు గడువు తేదీ దాటితో పెనాల్టీల రూపంలో మరింత అధికంగా బిల్లులు చెల్లించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. అలాగే గ్యాస్ సబ్సిడీ విషయంలోనూ ఈ కేవైసీ చేయించిన కొంతమంది వినాట్ మ్యాచ్ అని చూపడంతో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే రూ.500లకే గ్యాస్ ఇచ్చే పథకాన్ని తాము అర్హులం కాదో లేదో అని తెల్చుకోలేకపోతున్నారని, ఈ గందరగోళాన్ని సంబంధిత అధికారులు గుర్తించి అధికారులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు ధరఖాస్తు దారులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.







# నేడు బెట్టే తండా ఎత్తిపోతల పథకంకు శంకుస్థాపన

## ప్రారంభించనున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ పొంగులేటి

## సభాస్థలి, హెలిపాడ్ ను పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాస్

పాలక వీడు,మార్చి 13,( ప్రజా జ్యోతి): రూ 33.83 కోట్లతో నిర్మించనున్న పాలకవీడు మండలం బెట్టేతండా ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఈనెల 14న హాజరు కానున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శంఖుస్థాపన అనంతరం జరిగే బహిరంగ సభ విజయవంతం కొరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నేపద్యంలో బుధవారం బెట్టే తండాలో నిర్మించనున్న ఎత్తిపోతల స్థలంతో పాటు హెలిపాడ్, బహిరంగ సభా స్థలి ని హుజూర్ నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులు, పాలక వీడు తహసిల్దార్ శ్రీదేవి ఎంపీడీవో లక్ష్మి ఎంపీపీ భూక్య గోపాల్, జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వి సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్ నాయక్ తదితరులు సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి

పెన్ పహాడ్ మండలం మార్చి13(ప్రజా జ్యోతి):

తెలంగాణ కుమ్మర్ల సంఘం గౌరవ అధ్యక్షులు చేతరాజు వెంకటేశ్వర్లు సూచనలతో, రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఠం రవీందర్ అధ్యక్షతన, సూర్యాపేట జిల్లా కన్వీనర్ నీలకంఠం జయరామకృష్ణ ఆధ్వర్యంలో పెన్ పహాడ్ మండల కేంద్రంలో బుధవారం తొలి తెలుగు మహిళా కవయిత్రి,మొల్ల రామాయణ సృష్టికర్త, మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు.రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలానికి అందరూ ముగ్ధులయ్యేలా చేసిన కవయిత్రి మొల్ల.ఆమె రాసిన రామాయణం మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచింది.మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్లమాంబ. ఆమె 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగులో



తాను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందింది.ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయలవారి కాలంలోనివారని కూడా ప్రసిద్ధి. ఇక మొల్ల రచనలను చదివినవారు మొల్ల రచనా శైలి చాలా సరళమైనదని, రమణీయమైనదని అంటారు.మొల్ల స్వస్థలం కడప జిల్లా, గోపవరం మండలం, గోపవరం గ్రామం.ఈ గ్రామం కడప పట్టణానికి 56 కి.మీ దూరంలో, బద్వేలుకు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొన్ని మూలాల ఆధారంగా చిన్న తనంలోనే తల్లిని కోల్పోగా తండ్రి కేసనశెట్టి ఈమెను గారాబంగా పెంచారని.మొల్ల రామాయణం మొత్తం ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకుంది.ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతి.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీమతి దండ సునంద వెంకటరెడ్డి దంపతులు , మహిళా నాయకురాలు శ్రీమతి నీలకంఠం వేదవతి, శ్రీమతి నీలకంఠం ధరణి,కుమ్మర నాయకులు నీలకంఠం శ్రీను, నీలకంఠం సత్యం, నీలకంఠం వెంకన్న, చిన్నారులు నీలకంఠం వీరేంద్రనాథ్, నీలకంఠం లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కాలనీ పనులకు శంకుస్థాపన

## మంత్రుల సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



హుజూర్ నగర్, మార్చి13 (ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట దగ్గర హౌసింగ్ కాలనీ పనుల శంకుస్థాపన పైలాన్ ఆవిష్కరణ కొరకు ఇరిగేషన్, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ నెంబర్ యరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లి రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్ రాజా, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, నాయకులు ఎడ్ల విజయ్, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ఆటో యూనియన్ నాయకులు చింతకాయల గోపి, ఏసు, కేశరాజు గోపి, బైరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి డిగ్రీ,పీజీ కళాశాలలో షీ టీమ్స్ అవగాహన సదస్సు



సూర్యాపేట ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు సూర్యాపేట టౌన్ పిఎస్ లో గౌతమి డిగ్రీ,పీజీ కాలేజ్ లో జిల్లా షీ టీమ్స్,పోలీసు,కళాభృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం. మహిళల,విద్యార్థులు రక్షణ చట్టాలు,విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం,సోషల్ మీడియా,ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి,లక్ష్యం కోసం కృషి చేయాలని జిల్లా షీ టీమ్స్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపినారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని,విద్యార్థులు సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి,అధికారుల దృష్టి తేవాలని,మానసిక దైర్యం కలిగి ఉండాలని,అనుకూల,ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను,కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు.ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు,వ్యక్తిగత వివరాలు,బ్యాంక్ ఖాతా,ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు.ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని తెలిపారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు.అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.పోలీసు కలాభృంధం వారు సాంస్కృతిక,జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ గీత యాదగిరి,ప్రిన్స్ పాల్ నరేందర్,షీ టీం హెడ్ కానిస్టేబుల్స్,జాఫర్ ఎల్లారెడ్డి, శివరాం కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

అదనపు జడ్జ్ మారుతీ దేవి

అదనపు జిల్లా జడ్జ్ జయరాజు



భువనగిరి,మార్చ్13(ప్రజాజ్యోతి ): యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు ఈరోజు పోలీసు అధికారులతో ,ఈ నెలలో 16 వ తేది శనివారం రోజున నిర్వహించే,జాతీయ లోక్ అదాలత్ పై కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో న్యాయ మూర్తి మాట్లాడుతూ రాజీకి ఆమోద యోగ్యమైన కేసులను ఇప్పటికే 5000,పైగా గుర్తించి పరిష్కారం నిమిత్తం ప్రత్యేక లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల న్యాయ మూర్తులు పరి ష్కారానికై కృషి చేస్తున్నట్లు,తెలిపి,పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలను తీసుకొని పెండింగ్ లో ఉన్న రాజీకి,ఆమోదమగు క్రిమినల్ కేసులను పరిష్క రించినట్ల యితే జిల్లాలో అధిక పెండెన్సీ తగ్గించే విధంగా కృషిచేయాలని తద్వారా నేర తీవ్రత ఎక్కువ ఉన్న కేసులపై దృష్టి సారించవచ్చని తెలిపి తగు సూచనలు చేసారు మరియు కక్షిదారులు కూడాఈ అవకాశాన్ని, సద్వినియోగం చేసుకొని శాంతి, స్నేహ శైలితో జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్ర మములో మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి,కె. మారుతి దేవి,అదనపు సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి కె.దశరథ రామయ్య,అదనపుడి.సి. పి లక్ష్మి నారాయణ, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఎస్. సైదులు,భువనగిరి ఎ. సి. పి రవికిరణ్ రెడ్డి,ట్రాఫిక్ సి.ఐ పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాల వద్ద వినియోగదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి): మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పిజి గ్యాస్ పొందేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాల వద్ద వినియోగదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం ఆయన తన చాంబర్లో మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పిజి గ్యాస్ పొందే వినియోగదారులకు ఏర్పడుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించే విషయమై పౌరసరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సేల్స్ మెన్లతో సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీ గ్యాస్ పొందేందుకు వినియోగదారులు వారి పూర్తి వివరాలను అప్డేట్ చేసుకోవలసి ఉండగా, డేటా మ్యాచ్ కాకపోవడం, ఆధార్ కార్డు అప్డేట్ కాకపోవడం, ఈకేవైసి బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయకపోవడం వంటి కారణాలవల్ల డేటా అప్ డేట్ చేయలేకపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల ఈ విషయంలో లబ్ధిదారులకు పూర్తిగా ఈ అంశాలపై అవగాహన కలిగే విధంగా అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద వారికి అర్థమయ్యే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఎల్పిజి



గ్యాస్ డీలర్లకు సూచించారు. ఎల్పిజి గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్ సిలిండర్ పై ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దృష్టి సారించాలని, ఎల్పిజి గ్యాస్ డీలర్లు సైతం ఎల్పిజి గ్యాస్ డెలివరీ బాయ్స్ కు ఎక్కువ డబ్బులు వసూలు చేయవద్దని చెప్పాలని ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ విజయ, సివిల్ సప్లై సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రణాళిక ప్రకారం తాగునీటిని సరఫరా

# చేసేలా చర్యలు తీసుకోవాలి

ప్రజలందరికీ సక్రమంగా తాగు నీటిని సరఫరా చేసేందుకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి): వేసవిలో నల్గొండ పట్టణముతో పాటు, జిల్లా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రణాళిక ప్రకారం అందరికీ తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్గొండ సమీపంలోని పానగల్ లో ఉన్న 19.6 ఎం ఎల్ డి నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించి వాటర్ ట్రీట్మెంట్ పనులను, తాగు నీటి సరఫరాను, పానగల్ నీటి శుద్ధి కేంద్రం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి కెపాసిటీ, గ్రామాలు, నల్గొండ మున్సిపాలిటీ తో పాటు, ఇతర గ్రామాలకు నీటి సరఫరాను మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ప్రజారోగ్య శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం వేసవిలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, అందువల్ల ఉన్న నీటితో ప్రజలందరికీ సక్రమంగా తాగు నీటిని సరఫరా చేసేందుకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జి. ఎడవల్లి,తెలకంటి గూడెం నీటి శుద్ధి కేంద్రాలను



పునరుద్ధరికరించి వాటి ద్వారా కూడా తాగునీటిని గ్రామాలతో పాటు, చండూరు మున్సిపాలిటీకి సరఫరా చేసే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర తాగునీటి సరఫరా ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. మంత్రి వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ రవికుమార్, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా చేస్తాం

నల్గొండ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం

నల్గొండ బైపాస్ రోడ్ వద్ద 55 కోట్ల రూపాయల వ్యయంతో విలీన గ్రామాలలో నిర్మించనున్న సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం పనులకు శంకుస్థాపన

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి): నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంతోపాటు, నల్గొండ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ బైపాస్ రోడ్ వద్ద 55 కోట్ల రూపాయల వ్యయంతో విలీన గ్రామాలలో నిర్మించనున్న సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్జీ కాలేజీ వద్ద కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ అండ్ హైజిన్ స్ట్రీట్ ఫుడ్ కోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధికి అనేక పనులను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం.... తాగునీరు, శానిటేషన్, గ్రీనరీపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాలి.... విలీన గ్రామాలలో 55 కోట్ల టీఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించనున్న డ్రైన్లు, సిసి రోడ్ల పనులకు నల్గొండ బైపాస్ రోడ్డులో శంకుస్థాపన పట్టణం తోపాటు చుట్టుపక్కల 326 కోట్ల రూపాయలతో పనులు నల్గొండ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం 600 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అవుటర్ రింగ్ రోడ్డు పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నాము 6 లైన్ల ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ రహదారి పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తాం నల్గొండ పట్టణ ప్రజలకు తాగునీరు, వినియోగించుకునే నీటికి ఇబ్బంది లేకుండా 10లక్షల లీటర్లు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 2 వాటర్ ట్యాంక్ లను చేపట్టాం 20 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మిస్తున్నాము కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న హెల్త్ అండ్ హైజిన్ ఫుడ్ స్ట్రీట్ పనులకు ఎన్జీ కళాశాల వద్ద మంత్రి శంకుస్థాపన 2000 మందికి భోజనం అందించే ఏర్పాటు హరే రామ హరే కృష్ణసహకారంతో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా నార్కెట్ పల్లి లో 25 వేల మంది కూలీలు, విద్యార్థులు,పని చేసుకునే వారికి 5 రూపాయలకె భోజనం అందించే ఏర్పాటు.....ఆరు నెలల్లో ప్రారంభానికి చర్యలు రోడ్లు, డ్రైన్ల పనుల నాణ్యత విషయంలో ఇంజనీరింగ్ అధికారులు రాజీ పడొద్దు మంత్రి ఆదేశం, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఖాళీలను భర్తీ చేస్తాం.....ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాకు 12,000 మంది హాజరుకాగా, 6000 మందికి ఉద్యోగాలు ఇచ్చాము, మే, జాబ్ నెలలో మరో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నాం మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

